# నేత్రదానం తో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన నేత్ర దాత.

**- శివానగర్ కి చెందిన కీ,శే పసుపులేటి పుల్లమ్మ.**

ధర్మవరం ఏప్రియల్ 11,సీమ వార్త :



ధర్మవరం పట్టణం శివానగర్ కు చెందిన పసుపులేటి పుల్లమ్మ వృద్ధాప్యం తో 11/4/2026 మరణించగా విషయం తెలుసుకున్న విశ్వదీప సేవా సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి అనంతపురం రెడ్ క్రాస్ డివై కుల్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ ఆధ్వర్యంలో టెక్నీషన్ జి. రాఘవేంద్ర కంటి కార్నియా సేకరించడం జరిగింది . నేత్రదానానికి సహకరించిన దాత కుమారులు పసుపులేటి వెంకటేష్, గోవిందరాజులు కోడళ్ళు లక్ష్మీదేవి, నాగమణి, రంగమ్మ కుమార్తె పార్వతి అల్లుడు వెంగముని కి సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షులు గాజుల సురేష్ ఉపాధ్యక్షులు టి చంద్రశేఖర్ రెడ్డి . జూజారు రఘు ,మాధవ కేశవరెడ్డి,వెంకటేష్, సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.


# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 5 ఆదివారం 12 ఏప్రిల్ 2026


# ఎన్టీఆర్ వైద్య సేవలకు అంతరాయం ఉండదు.

....23మందికి రూ.11.40లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

.....పార్టీ నాయకులతో సమావేశం.. పలు అంశాలపై చర్చ

.....సీఎం చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపు

.....అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన





అనంతపురం ఏప్రిల్ 11 సీమ వార్త.

రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేదని.. ప్రజలు ఆందోళన చెందవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలోని 23మందికి రూ.11.40లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రితో పాటు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామానికి చెందిన లక్ష్మీదేవి కుటుంబంలో ఒక వ్యక్తి మరణించగా.. కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి 1.50 లక్షలు అందజేశారు. కుటుంబానికి పార్టీతో పాటు తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గతం కంటే మెరుగ్గా ఎన్టీఆర్ వైద్య సేవలు అందిచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎక్కడైనా ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడిగిన వెంటనే ఈ సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు రాప్తాడు నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ సాయం అందించామన్నారు..

**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి**

గత 22నెలలుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈనెల 20న జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదినోత్సవ వేడుకల్ని నిర్వహించే అంశంపై చర్చించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల పరిధిలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యకర్త దగ్గర నుంచి మండల స్థాయి వరకు ప్రతి ఒక్కరూ వేడుకల్లో పాల్గొనాలన్నారు. ఆరోజు చేపట్టబోయే సేవా కార్యక్రమాల గురించి కూడా చర్చించారు. మరోవైపు కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంతో పాటు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈవిషయంలో ఇంకా కొంత మంది వెనుకబడ్డారన్నారు. గ్రామాల్లో, మండలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించాలన్నారు. ఏవైనా వెంటనే చేయాల్సిన పనులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు...

# “చిలకం” ను అంతం వదిస్తాం...

# పంకా బ్యాచ్ పక్కా ప్రచారం..??

......జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని అంతమొందిస్తాం.

...సోషల్ మీడియా రప్ప రప్ప బ్యాచ్ హల్చల్ .

ధర్మవరం ఏప్రియల్ 11,సీమ వార్త ;



వైసీపీకి చెందిన “రప్ప రప్ప బ్యాచ్” లో భాగంగా, కేతిరెడ్డి అనుచరుడు దేవరపల్లి ఓబులరెడ్డి సోషల్ మీడియాలో చిలకం మధుసూదన్ రెడ్డిని అంతమొందిస్తామని పోస్టులు చేయడం హేయమైన చర్య అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఘటనపై చిలకం మధుసూదన రెడ్డి స్పందించి స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, సీఐ ప్రభాకర్ గౌడ్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియా ముఖంగా మాట్లాడుతూ, నాపై వచ్చిన బెదిరింపులు వైసీపీ నాయకత్వం ప్రోత్సాహంతోనే జరుగుతున్నాయని ఆరోపించారు. తనను వచ్చే పుట్టినరోజుకే అంతమొందిస్తామని, రేగాటిపల్లిలో ఫ్యాక్షన్ పున ప్రారంభిస్తామని సోషల్ మీడియాలో వచ్చిన వ్యాఖ్యలను తీవ్రంగా తాము ఖండిస్తున్నామని తెలిపారు.మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ఎప్పటికీ మాదే ఆధిపత్యం అని గతంలో రాజారెడ్డిని కుక్కను కొట్టినట్టు కొట్టామని ఇప్పుడు అధికారం లేకున్నా అదే రిపీట్ అవుతుందని వారి హెచ్చరించారని తెలిపారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో అశాంతి కలిగించేలా ఉన్నాయని అన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వారి కనుసన్నల్లోనే ఈ వ్యవహారం నడుస్తోందని ఆరోపించారు. ఈ కుట్ర వెనుక ఉన్న పాత్రధారులను, సూత్రధారులను గుర్తించి, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ దృష్టికి కూడా తీసుకెళ్లానన్నారు. అలాగే ప్రజలు ఇప్పటికే వైసీపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని, భవిష్యత్తులో ప్రజలు మీ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తారని వారు హెచ్చరించారు.



# దేశా సామాజిక సంస్కర్త పూలె.

**.....టిడిపి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.**

**.... మండల టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా కార్యక్రమాలు.**





**గోరంట్ల ఏప్రిల్ 11 సీమ వార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ ఉ చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్లలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశంలో గొప్ప సామాజిక సంస్కర్తగా గుర్తింపు పొందారు. ఆయన వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్యా ప్రోత్సాహానికి విశేష కృషి చేశారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి ఆదర్శంగా నిలిచిందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, మండల టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, నాగే నాయక్,సుబ్బారెడ్డి, చింతా రామచంద్రారెడ్డి, రఘునాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్, చాంద్ భాషా, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జయరాం, పసుపులేటి శ్రీనివాసులు, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, ఆగిసం నాగరాజు, మల్లాపల్లి వెంకటరెడ్డి, నిమ్మల కృష్ణమూర్తి, మందలపల్లి గంగాధర్, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, సుబహాన్, రోహిత్, ప్రతాప్ నాయుడు, రమేష్, త్యాగ,చంద్రారెడ్డి,చంద్రప్ప, కన్నా రెడ్డి, గంగిరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎస్.పి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు



**గుంతకల్ ఏప్రిల్ 11సీమా వార్త :** గుంతకల్లు పట్టణం లోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో భారతదేశం లోనే మొట్ట మొదటి సామా జిక విప్లవ యోధులు, సంఘసంస్కర్త, మహాత్మా జ్యోతిబా పూలే గారి చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించి, ఆ మహనీయుని 199 వ జయంతి సభ పట్టణ అధ్యక్షులు బోయ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది,ఈ కార్యక్రమంలో బి.యస్.పి జిల్లా ఇంచార్జ్ బైనేని శ్రీనివాస రాజు మాట్లాడుతూ విద్య లేనిదే వివేకంలేదు, వివేకంలేనిదే ప్రగతిలేదు, ప్రగతిలేకనే దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందడంలేదని, వీటన్నిటికీ కారణం అవిద్యయే అని ముందుగా తమ పడక గదినే పాఠశాలగా మార్చి తన భార్య శ్రీమతి సావిత్రి బాయి గారికి చదువునేర్పి భార్యద్వారా భారతమహిళా లోకానికి అక్షరం అందించి వెలుగులు నింపిన మహానుబావులు మహాత్మ జ్యోతిబా పూలే గారని, మనువాదులకు, పెత్తం దారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి,అంటరానితనాన్ని ఖండించి, బడుగు బలహీన దళిత వర్గాల అభివృద్ధికై అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, నవయుగ వైతాళికుడు, సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయాలను రూపమాపడానికి, మహిళల హక్కుల పరిరక్షణ కొరకు తన జీవితాన్ని ధారపోసిన విప్లవ వీరుడు మహా నాయకుడు శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే గారని,వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పట్టణ ఇంచార్జి యం. జె. విల్సన్ బాబు,పట్టణ ఉపాధ్యక్షురాలు సాజిదా బేగం,పట్టణ ప్రధాన కార్యదర్శి యస్. పరశురామ్, అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాసు,కాజీపురం రాంబాబు,మద్దికేర నాగార్జున, దేగులపాడు జయరాం నెలగొండ వొన్నూరు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల వైసీపీ విధ్వంసం.. 190 రోజుల్లో కూటమి ప్రభుత్వ ప్రగతి!

**- సాగునీటి ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు సిద్ధమా?**
**- వైకాపాకు మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు సవాల్.**

**- అనంతపురం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలిసి విలేకరుల సమావేశం.**

**- 190 రోజుల్లోనే సీమకు 40 టీఎంసీల జలాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.**

**- మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి ద్రోహం చేసిన వైకాపాకు ప్రగతి గురించి మాట్లాడే అర్హత లేదు.**

**మడకశిర ఏప్రిల్ 11 సీమ వార్త**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని, ముఖ్యంగా రాయలసీమను సర్వనాశనం చేసిన వైకాపా నాయకులకు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్. రాజు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం అనంతపురం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధిపై వైకాపా ఆడుతున్న డ్రామాలను ఎండగట్టారు.

**రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై వైసీపీ నిర్లక్ష్యం - కూటమి చిత్తశుద్ధి :**

గత ఐదేళ్లలో రాష్ట్రానికి ?12 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టిన వైకాపా ప్రభుత్వం, అందులో కనీసం ?2 వేల కోట్లు కూడా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదని శ్రీ ఎం.ఎస్. రాజు గారు మండిపడ్డారు. రాయలసీమ అభివృద్ధికి తాము చేసింది ఏమీ లేకపోయినా సిగ్గులేకుండా విమర్శలు చేస్తున్నారని, దమ్ముంటే సాగునీటి ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. గతంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వైకాపా నాయకులు ఉద్దేశపూర్వకంగా ఆపేశారని, కనీసం డీపీఆర్‌లు కూడా తీసుకురాలేదని విమర్శించారు. గత టీడీపీ హయాంలో హంద్రీ-నీవా కోసం ఏకంగా ?12,500 కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాగానే ఆగిపోయిన పనులను పరుగులు పెట్టిస్తూ, కేవలం 190 రోజుల్లోనే రాయలసీమకు 40 టీఎంసీల కృష్ణా జలాలను అందించామని స్పష్టం చేశారు. మడకశిర నియోజకవర్గంలోని చివరి భూములకు కూడా సాగునీరు అందించేలా పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాయలసీమ ప్రాజెక్టులపై ఇంతటి ప్రత్యేక శ్రద్ధ వహించి, నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**అనంతపురం సభ అట్టర్ ఫ్లాప్ - సాక్షి పేపర్‌తో ఫేక్ ప్రచారాలు :**

వైకాపాకి ప్రజల్లో నమ్మకం పూర్తిగా పోయిందని, నిన్నటి అనంతపురం సభ దానికి నిదర్శనమని శ్రీ ఎం.ఎస్. రాజు గారు అన్నారు. నాయకుల అబద్ధాలు వినలేక సభకు వచ్చిన సొంత కేడర్ కూడా గంట తిరగకముందే వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల ముందు సొంత బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి గారిని దారుణంగా చంపి, సాక్షి పత్రికలో 'నరాసుర రక్తచరిత్ర' అని రాసి టీడీపీపై నెట్టేసిన నీచమైన చరిత్ర వైకాపాది అని మండిపడ్డారు. ఇప్పుడు మళ్ళీ అదే సాక్షిని అడ్డం పెట్టుకుని ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మూడు రాజధానుల మోసం - అమరావతి నిర్మాణమే లక్ష్యం :**

అధికారంలోకి రాకముందు అమరావతిలో ఇల్లు కట్టుకుంటానని నమ్మించిన జగన్, సీఎం అయ్యాక మూడు రాజధానుల పేరుతో ఐదేళ్లు ప్రజలను ఘోరంగా మోసం చేశారని విమర్శించారు. ఒక్క ఇటుక కూడా



పెట్టకుండా రాష్ట్రాన్ని నాశనం చేసిన వారు, ఇప్పుడు మళ్ళీ 'మావిగాన్' అంటూ కొత్త డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం మన అమరావతి అని, దాన్ని కేవలం రాజధానిగానే కాకుండా ప్రపంచం గర్వించదగ్గ విశ్వనగరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**పరిశ్రమల విధ్వంసం నుండి.. లక్షల కోట్ల పెట్టుబడులతో ప్రగతి వైపు :**

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదని, ఉన్నవి కూడా పక్క రాష్ట్రాలకు పారిపోయేలా చేశారని ఆరోపించారు. కానీ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి విజన్, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సహకారంతో పారిశ్రామికవేత్తలు మళ్ళీ రాష్ట్రానికి క్యూ కడుతున్నారని తెలిపారు. అదానీ, అంబానీ లాంటి దిగ్గజ సంస్థలతో దాదాపు ?4 లక్షల కోట్ల ఎంఓయులు చేసుకున్నామని సగర్వంగా చెప్పారు. మడకశిరను ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తామని, డ్రోన్ సిటీ ద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పరిశ్రమలను తరిమేసిన వైకాపాకి ఇప్పుడు ప్రగతి గురించి మాట్లాడే అర్హత ఏమాత్రం లేదన్నారు.

## సంఘ సంస్కర్త జ్యోతిరావ్ పూలే.



**పెనుకొండ ఏప్రిల్ 11 సీమవార్త:** సమాజం లోని అసమానతలు తొలిగించటానికి ఉన్న ఏకైక ఆయుధం చదువు అని గ్రహించి అందరికీ విద్య అందాలని పరితపించిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఉపాధ్యాయులు శివన్న పేర్కొన్నారు. శనివారం పూలే జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త, మానవతావాది, సమాజాన్ని చైతన్య పరచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.అనంతరం జ్యోతిరావ్ పూలే జయశీతిని పురస్కరించుకొని సోమందేపల్లి మండలంలోని మండ్లి ప్రాథమిక పాఠశాల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించార్న? పూలే తన జీవితంలో అణగారిన వర్గాల అభ్యున్నతి మరియు వారి విద్యాభివృద్ధికి చేసిన కృషిని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాజాన్ బాషా, ఉపాధ్యాయులు బి శివన్న,సత్యవతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల మెదడు అభివృద్ధిపై .... తల్లిదండ్రులకు అవగాహన.

**..... సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో..... 3 వ రోజు పోషన్ పక్వాడ కార్యక్రమాలు**





**గోరంట్ల ఏప్రిల్ 11 సీమ వార్త:**

పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమందేపల్లి సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశానుసారం ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి గోరంట్ల పట్టణం లోని గోరంట్ల 5 అంగన్వాడి కేంద్రం లో ఇమ్యూనిజేషన్ సందర్భంగా తల్లులకు 0-2 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధి పై అవగాహన కల్పించారు.అంటే ఈ వయసులో పిల్లల మెదడు అభివృద్ధి చాలా కీలక దశ .అందుకే తల్లులు , కుటుంబ సభ్యులు పిల్లలతో ప్రేమగా మాట్లాడుతూ,వారికి పాటలు ,కథలు వినిపిస్తూ , ఆటలు ఆడిస్తూ వారి సమగ్ర అభివృద్ధి కి కృషి చేయాలి.అలాగే పిల్లల ను మొబైల్ ఫోన్లు, టీవీ,కంప్యూటర్ స్క్రీన్ లకు దూరంగా ఉంచాలి. కుటుంబం అంతా స్క్రీనింగ్ టైమ్ తగ్గించి పిల్లల తో కాసేపు స్నేహ పూర్వకంగా గడపాలి, అమ్మమ్మ , నానమ్మ, తాతయ్య ల తో పిల్లలకు సందేశాత్మక కథలు చెప్పించాలి అంటూ తల్లులకు అవగాహన కల్పించారు.అలాగే గర్భవతులు బాలింతల ఇళ్లకు వెళ్ళి గృహ సందర్శనలు చేసి వారికి కౌన్సిలింగ్ చేశారు. ఈ సమావేశం లో అంగన్వాడి టీచర్లు నాగమణి , ఆయేషా బాను, లక్ష్మి నరసమ్మ, ఏఎన్ఎం లు భ్రమరాంబిక, శ్యామల ,ఆశాలు పాల్గొన్నారు .మండలం లోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తలు 0-2 సంవత్సరాల పిల్లల గృహాలు ఎన్నుకొని గృహ సందర్శనలు చేసి ఈరోజు అంశం అయిన 0-2 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధి కొరకు తల్లులకు అవగాహన కల్పించారు.

## నెలవారి టీకాలు ... సమతుల్య ఆహారం గర్భిణీలకు తప్పనిసరి

**- సూపర్వైజరు విజయకుమారి**

**ఓబుళదేవరచెరువు (April12) సీమ వార్త:**



ఓబుళదేవరచెరువు: పిల్లలకు సూది మందులు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

నెలవారి టీకాలు.. సమతుల్య ఆహారం గర్భిణీల సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో దోహద పడతాయని అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి,ఆరోగ్య కార్యకర్త శ్యామల పేర్కొన్నారు. 8వ పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని నాల్గవ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతలు,తల్లులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గర్భిణీలు,పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను ఆరోగ్య సిబ్బంది వేశారు. ఈసందర్భంగా ఆరోగ్య సిబ్బంది దిల్షాద్, శ్యామల మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన తల్లి, ఆరోగ్యవంతమైన శిశువు కోసం అంగన్వాడీలో అందజేస్తున్న సంపూర్ణ పౌష్టికారం గర్భిణీలకు ఎంతో దోహద పడతాయన్నారు. గర్భిణీలు,బాలింతలు సహజ సిద్ధమైన సంప్రదాయ వంటలే రోజువారి ఆహారంగా తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో ప్యాక్ చేసిన జింక్ ఫుడ్ పదార్థాలు అనారోగ్యానికి గురి చేస్తాయ న్నారు.అలాగే ఫ్రిడ్జ్ లో నిల్వచేసిన ఆహార పదార్థాలు , వేడిచేసి తినడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. పరిసరాలు,వ్యక్తిగత పరిశు భ్రత,సీజనల్ వ్యాధులు,ఆరోగ్య జాగ్రత్తలు తదితర అంశాల గురించి ఆరోగ్య సిబ్బంది తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు కళావతి,అఖీల,క్రిష్ణవేణి, బషీరా,అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 200 జయంతి వేడుకలు: యుటిఎఫ్



**మడకశిర ఏప్రిల్ 11 సీమ వార్త :** పట్టణము నందు గల జ్యోతిబాపూలే విగ్రహానికి యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీ.ఎన్. మాలింగప్ప, వై.జోగప్ప ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కే. భూతన్న, జిల్లా కార్యదర్శి డి. నరసింగప్ప మాట్లాడుతూ అస్పృశ్యత, అంటరానితనాన్ని ఎండగట్టిన గొప్ప సాంఘిక విప్లవకారుడు, బడుగు బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, మహిళా విద్యాభివృద్ధికి , ఆత్మగౌరవానికి, ఆర్థిక స్వావలంబనకు బాటలు వేసిన విద్యా వేత్త, జాతి ,మత, కుల, వర్గ,ప్రాంత, లింగ తేడా లేని సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన దార్శనికుడు మహాత్మ జ్యోతిబాపూలే కావున ఆశయాలను ముందుకు తీసుకోకపోవడంమే ఆయన కు ఇచ్చే నిజమైన నివాళులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖుఖీ నాయకులు జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ పి.సూర్య నారాయణ, కదురన్న, జయమ్మ,ఈ. నరసింహమూర్తి,శ్యాముల్, నంజప్ప, ఓబన్న, రంగయ్య, రవికుమార్, సురేష్ , మోహన్,శివన్న, రంగనాథ్, ఉగ్ర నరసింహ, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

## ముగిసిన జనగణన శిక్షణా తరగతులు..



.శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న తహసిల్దార్.

గాండ్లపెంట, ఏప్రిల్ 11 సీమవార్త..

2027 జనగణన లెక్కలను అంచనా వేసేందుకు మూడు రోజులపాటు చేపట్టిన శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండలంలోని గ్రామ సచివాలయ సిబ్బందికి శిక్షకులు సునీల్ కరుణాకర్, శ్రీనివాసులు జనగణనపై శిక్షణ అందించారు. ముఖ్యంగా మే నెల ఒకటో తేదీ నుంచి ప్రారంభ కానున్న మొదటి దశ జనాభా గణన గురించి వివరించారు. అలాగే రెండో దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, ఏఎస్ఓ నరేంద్ర, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే సేవలు నేటికీ స్ఫూర్తిదాయకం-బీజేపీ నాయకులు

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 11 సీమవార్త :



ధర్మవరం నియోజకవర్గం బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో 198 వ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకులను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని కాలేజీ సర్కిల్ నందు గల మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీజేపీ పార్టీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్ కుమార్ మరియు బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్ర శేఖర్ మాట్లాడుతు మహాత్మా జ్యోతి రావు పూలే మహారాష్ట్రలోని పూణేలో జన్మించారని,కుల వివక్ష, అంటరానితనం, స్త్రీలపై వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని,'సత్యశోధక్ సమాజ్' (సత్య శోధక సమాజం) ను స్థాపించారని తెలిపారు .అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, విద్యకు ఆయన చేసిన కృషికి గాను 'మహాత్మా' బిరుదును పొందారు అని విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకం అని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఓ.బి.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజ్ నగేష్,ఓబీసీ జిల్లా అధ్యక్షులు అనిల్ గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు కేసిచంద్రమౌళి,మరియు మైనార్టీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ నబీ రసూల్ మరియు బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు నాగభూషణాచారి,జిల్లా మైనార్టీ కార్యదర్శి అక్బర్,పట్టణ మైనార్టీ కార్యదర్శి కలీం, పట్టణ ఉపాధ్యక్షులు మైనార్టీ మాలిక్ భాషా, పట్టణ ఓబిసి కార్యదర్శి ఈశ్వర్ నాయక్,ఓబీసీ కార్యదర్శి బండ్లపల్లి రాజు మరియు బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రదీప్, సుబ్బరాయుడు, రాజు, ప్రదీప్ మరియుమహిళా మోర్చా అధ్యక్షురాలు నాగరత్నమ్మ, నాగలక్ష్మి జిల్లా మహిళా మోర్చా సెక్రటరీ మరియు ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి శారదమ్మ, విజయలక్ష్మి, జి.రత్న మంజుల భాయ్ ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ని సన్మానించిన ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యన్ గోవింద్ నాయక్

గుంతకల్ ఏప్రిల్ 11 సీమా వార్త



గుంతకల్లు పట్టణంలో వైవీర్ గారి క్యాంప్ కార్యాలయంలో వైస్సార్సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గోవింద్ నాయక్ గారి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామిరెడ్డి గారిని మరియు జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి గారిని గజమాల వేసి,షాల్వలతో శతకరించారు.తనపైన నమ్మకంతో తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలపటం జరిగింది.

అనంతరం ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గోవింద్ నాయక్ గారిని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో,వైస్సార్సీపీ పట్టణ, మండల నాయకులు, అనుబంధ విభాగల అధ్యక్షులు ఎస్సీ,ఎస్టి ,బిసి,ముస్లిం మైనారిటీ, నాయకులు,కార్యకర్తలు,వార్డ్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 200 జయంతి వేడుకలు:



**మడకశిర ఏప్రిల్ 11 సీమ వార్త** :పట్టణం లోని మహాత్మ జ్యోతిరావు పూలే సర్కిల్ నందు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో దళిత , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్త్రీ విద్య కై అహర్నిషలు కృషిచేసిన సంఘసంస్కర్త సామాజిక విప్లవకారుడు సంస్కరణలకు ఆధ్యుడు అయినా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండలం పార్టీ అధ్యక్షులు కల్లుమర్రి నాగరాజు ,, టౌన్ పార్టి అధ్యక్షలు నాగరాజు కో, కన్వనిర్, మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప,మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్ , కార్యదర్శి తిమ్మరాజు మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, అన్నవరం ఆలయ కమిటీ మెంబర్ జంబలబండ రామాంజనేయులు, ఆసుపత్రి కమిటీ సభ్యులు డాక్టర్ కృష్ణమూర్తి, ఐ టి డి పి కాంతరాజు, ,మాజీ కౌన్సిలర్లు,,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు.



పెనుకొండ ఏఫ్రిల్ 11సీమవార్త.

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సమాజానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.అనంతరం కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహిళా విద్యకు పునాది వేసిన మహానుభావుడని, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప సామాజిక సంస్కర్త అని కొనియాడారు. ఆయన స్థాపించిన "సత్యశోధక సమాజ్" ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.కార్యక్రమంలో తెదేపా కన్వీనర్ శ్రీరాములు, ఎన్డీఏ కూటమి,బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం ఈ ఎఫ్ మడకశిర తాలూకా ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే136వ జయంతి వేడుకలు



మడకశిర ఏప్రిల్ 11 సీమ వార్త

తాలూకా మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు యం.ఆర్.రంగనాథ్ ,ప్రధాన కార్యదర్శి ఉగ్ర నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త, అంటరానితనంపై అలుపెరిగి పోరాటం చేసిన మహాత్ముడు, స్త్రీ విద్య కై నిరంతరం పాటుపడిన మహానేత, మహాత్ములకే మహాత్ముడు జ్యోతిరావు పూలే 136 వ జయంతి వేడుకలు శనివారం పూలమాల వేసి ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎం.ఈ.ఎఫ్ నాయకులు భూతన్న, జిల్లా ఎం.ఎఫ్ నాయకులు డాక్టర్ రంగస్వామి ,డాక్టర్ శివన్న, వివన్ మాలింగప్ప, రామకృష్ణ విద్యుత్ ఉద్యోగి వెంకటేష్ ఉపాధ్యాయులు నరసింహమూర్తి, నాగార్జున, సచివాలయ ఉద్యోగి క్రాంతి కుమార్ , మార్కెట్ యార్డ్ ఉద్యోగి శ్రీరాములు, అత్యధిక సంఖ్యలో మహత్మ జ్యోతిరావు పూలే విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అందరికీ ఆదర్శ ప్రాయుడు జ్యోతిరావు పూలే

....స్వాతి క్లినిక్ లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నల్లమోడ ఏప్రిల్ 11 సీమ వార్త.



నల్లమడ మండల కేంద్రమైన స్వాతి క్లినిక్లు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు గారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు సామాజిక ఆసమానతులను ఛేదించిన కాంతి కిరణం, కాంతి రేఖ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక తాత్వవేత్త ,నవయుగ వైతాళికుడు, జ్యోతిరావు పూలే జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, జ్యోతిరావు పూలే గారిని నేటి యువత రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని , జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులలు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ నాగభూషణం నాయుడు, ఎస్ నరసింహులు,అరవింద బాబు, బి వెంకటరాముడు, టైలర్ రామకృష్ణ, చెన్నకేశవులు, బి జయరాములు, డి హనుమంత్ రెడ్డి, అభిమానులు. ప్రజలు పాల్గొన్నారు,

## ట్రాఫిక్ నియంత్రణ చర్యలు.






**పెనుకొండ ఏప్రిల్ 11 సీమ వార్త్** :పట్టణంలోని గాంధీ సర్కిల్ నుండి ఎస్ కే డి సర్కిల్ మీదగా దర్గా సర్కిల్ వరకు ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు తీసుకోనున్నట్లు నగరపంచాయితీ కమిషనర్ సతీష్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు తీసుకున్నారు.పూల మార్కెట్ ఒకే చోట ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం లాటరీ పద్ధతిలో పూర్ణ మార్కెట్లో వ్యాపారానికి నిర్ణీత స్థలం కేటాయింపు చేశారు. అద్దెకు ఉన్న స్థలంలో కాకుండా అదనంగా వేసిన ఆక్రమణలు వారం లోపల పూర్తిగా తొలగించాలన్నారు.అలా తొలగించకపోతే జెసిపి తో తామే తొలగిస్తామని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని అక్రమంగా వేసిన స్థలాలలో తామే తొలగించుకోవాలని ఆయన తెలియజేశారు.

## శ్రీ మహాత్మా శ్రీ జ్యోతిరావు బాపూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సోదరుడు



గుంతకల్ ఏప్రిల్ 11 సీమా వార్త

గుంతకల్ మహాత్మా శ్రీ జ్యోతిరావు బాపూలే గారి 199 వ జయంతి సందర్భంగా గుంతకల్ మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి గారు ఘన నివాళులు అర్పించారు.గుంతకల్ పట్టణం సరోజినీ నాయుడు గర్ల్స్ హైస్కూల్లో ప్రతిష్టించిన మహాత్మా జ్యోతిరావు బాపూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి గారు మాట్లాడుతూ, బాపూలే గారి ఆశయాలు సాధించేందుకు అందరూ కృషి చేయాలని, వారి చూపిన మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెల్లారి మస్తానప్ప, రామన్న చౌదరి, పెంచలపాడు వెంకటేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని, జ్యోతిరావు బాపూలే అమరహే అంటూ నినాదాలు చేశారు.

## మహాత్మా జ్యోతిరావు ఫూలేకు ఘన నివాళి అర్పించిన ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్



మడకశిర ఏప్రిల్ 11 సీమ వార్త

ఆధునిక భారత సమాజానికి మార్గదర్శి, అక్షరజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా, ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు డి. మారుతీ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కె. మారుతి ఆధ్వర్యంలో , మడకశిర , గుడిబండ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆర్. రమేష్, సురేష్ కుమార్, లోకేష్ కృష్ణ, నరసింహ మూర్తి, ఉపాధ్యక్షులు మంజునాథ్, అశ్వత్థ నారాయణ, నాగరాజ చారి, ఉమేష్, నాగార్జున, రమేష్, అర్జున్ లు కలిసి మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ అంధకారంలో మగ్గిన జీవితాలకు అక్షర దీపం వెలిగించిన మహానుభావుడని, అణగారిన వారి కన్నీళ్లను ఆశలుగా మార్చి, సమానత్వం కోసం తన జీవితం అర్పించిన అమరజ్యోతి, సమాజంలో అణగారిన వర్గాల కోసం, మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. నేటి ఉపాధ్యాయ లోకం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యా రంగం అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఫూలే జయంతి సందర్భంగా గౌరవంతో పాటు గాఢ భావోద్వేగం అలుముకుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శివ కుమార్, హరి, సురేంద్ర, సి. నరసింహమూర్తి తదితరులు పాల్గొని, పూలే గారి సమాజ సేవలను స్మరించుకున్నారు.

## విజయవాడలో రెడ్ క్రాస్ కార్యాలయాన్ని సందర్శించిన బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస మూర్తి



మడకశిర ఏప్రిల్ 11 సీమ వార్త

విజయవాడలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించి, రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీ బి.వి.ఎస్. కుమార్ , ఎలూరు జిల్లా ఛైర్మన్ డా. మాగంటి ప్రసాద్ తో శనివారం సమావేశమయ్యారు. థలసేమియా, హీమోఫీలియా, సికిల్ సెల్ అనీమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు రక్త కొరత తీవ్రమైన సమస్యగా ఉన్న నేపథ్యంలో, ముఖ్యంగా అరుదైన రక్త గ్రూపులు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రెడ్ క్రాస్ అధికారులను కోరాను. అలాగే, ఈ చిన్నారులు వారి కుటుంబాలు సదరం సర్టిఫికెట్ పొందడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కూడా చర్చించాం. సామాజిక భద్రత పింఛన్లు ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు పొందేందుకు ఈ ప్రక్రియను సులభతరం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, తక్షణ చర్యలు తీసుకునేలా కృషి చేయాలని నిర్ణయించుకున్నాం. చిన్నారుల ఆరోగ్యం, భద్రత మనందరి బాధ్యత అని తెలిపారు.

## నీటి పొదుపు పై రైతులకు అవగాహన కల్పించాలి

మడకచర ఏప్రిల్ 11 సీమ వార్త



నీటి పొదుపు పై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గ పరిధిలోని ఆకలి మండల టిడిపి కన్వీనర్ తిప్పేస్వామి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కంచు యాదవ్ ఏపీ ఓ మంజునాథ్ తెలిపారు.,జలధార కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని ఆగలి మండలం మధుడి గ్రామపంచాయతీ నందు ప్రత్యేక గ్రామసభ నిర్వహించి నీటి నిర్వహణ నీటి పొదుపు గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తిప్పేస్వామి , ఆఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచప్ప యాదవ్ , ఆగలి మండలం ఏపీవో మంజునాథ్ పంచాయతీ కార్యదర్శి మహేష్, సాంకేతిక సహాయకులు దేవగిరి , చెరువు సంఘం అధ్యక్షులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# విజయవాడలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు హాజరైన ముఖ్యమంత్రి, మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు

**మడకశిర ఏప్రిల్ 11 సీమ వార్త** :విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావ్ 200 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తో, పాటు బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్ లు జయంతి కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జ్యోతి రావు పూలే ఆశయాలకు అనుగుణంగా పనిచెయ్యాలని పిలుపు నిచ్చారు. అనంతరం తుమ్మల పల్లి కళాక్షేత్రం లో రాష్ట్ర మంత్రులు సవితమ్మ అధ్యక్షతన జరిగిన మహాత్మా జ్యోతి



రావు పూలే జయంతి కార్యక్రమంలో రాష్ట మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర , సత్య కుమార్ యాదవ్ , ఎమ్మెల్యేలు లు బొండా ఉమా మహేశ్వర్ రావు , వర్ల కుమార్ రాజా తో పాటు అందరు బీసీ కార్పొరేషన్ చైర్మన్ లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన సేవలు ఈ సమాజానికి ఆయన కృషిని కొనియాడారు అలాగే ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా కృషి చేయాలని కోరారు .అలాగే బీసీ ల కోసం పుట్టిన తెలుగు దేశం పార్టీ . పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారకరామారావు రాజకీయంగా , ఆర్థికంగా బీసీ ల కోసం ఆయన చేసిన కృషి ని కొనియాడారు . బీసీ రక్షణ చట్టం తెస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అలాగే బీసీ ల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ కి కృతజ్ఞతలు ధన్య వాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంజిటి వక్కలుగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రశిక్షణ మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

- ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులు, సైకిళ్లు, సోలార్ ప్యానెల్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి

**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 11సీమవార్త :--**

ధర్మవరం నియోజకవర్గంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఏప్రిల్ 13 మరియు 14 తేదీల్లో విస్తృత పర్యటన నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా వివిధ పార్టీ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు వివరించింది. ఏప్రిల్ 13 సోమవారం ఉదయం 9:30 గంటలకు బత్తలపల్లి మండల కేంద్రంలోని ఆర్.కె ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు తాడిమర్రి మండలం, పత్రపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించే బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తారు. అదేవిధంగా ఏప్రిల్ 14 మంగళవారం ఉదయం 9:00 గంటలకు



అంబేద్కర్ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి నివాళులర్పిస్తారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు ధర్మవరం మార్కెట్ యార్డ్‌లో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత మధ్యాహ్నం 12:30 గంటలకు బత్తలపల్లి మండల కేంద్రంలో ఎస్సీ లబ్ధిదారులకు సోలార్ ప్యానెల్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్యానెల్లు అందజేస్తారు. అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలిస్తారు. ఈ రెండు రోజుల పర్యటనలో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ప్రజల సమస్యలు తెలుసుకుని, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది.

# ప్రజల మనో భావాలను గౌరవించిన కలెక్టర్. మున్సిపల్ యంత్రాంగశీ.

- ధన్యవాదాలు తెలిపిన బియస్పాపీ ఇంచార్జి సాకే వినయ్ కుమార్.
- ధర్మవరం అంబేద్కర్ విగ్రహ మరమ్మత్తులు ప్రారంభం.
- స్పందించిన కలెక్టర్, రంగంలోకి మున్సిపల్ యంత్రాంగం.

**ధర్మవరం ఏప్రియల్ 11,సీమ వార్త :**

. ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్‌లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ . బి.ర్. అంబేద్కర్ గారి విగ్రహం దెబ్బతిన్న పరిస్థితి కేవలం ఒక సాధారణ సమస్యగా కాకుండా ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా మారింది. దళిత సంఘాలు, ప్రజాసంఘాలు, బియస్పాపి, ఏపీ ఎంఆర్పీఎస్ నాయకులు మరియు సామాజిక కార్యకర్తలు నిరంతరం పోరాటం చేస్తూ, అవసరమైతే ప్రజలే విరాళాలు సేకరించి మరమ్మత్తులు చేపడతామని హెచ్చరించడంతో ఈ అంశం తీవ్రతరమైంది. ప్రజల ఒత్తిడి, సంఘాల ఉద్యమం వల్లనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రజల స్వరాన్ని గౌరవిస్తూ వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ శు క్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్‌కు తక్షణ చర్యలు



తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ స్వయంగా రంగంలోకి దిగి, ఇంజనీర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో విగ్రహ మరమ్మత్తుల పనులు వెంటనే ప్రారంభించి వేగంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం బహుజన సమాజ్ పార్టీ ఇన్‌చార్జి సాకే వినయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్నందుకు ఆయనను అభినందించారు. అదే విధంగా పనులను సమర్థవంతంగా ప్రారంభించి అమలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ , ఇంజనీర్ సాయి కృష్ణ మరియు మున్సిపల్ సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అయితే, ఈ పరిణామం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది --- ప్రజలు ప్రశ్నిస్తే, పోరాడితేనే వ్యవస్థ కదులుతుందనే వాస్తవం మరోసారి బయటపడింది. అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ రాజకీయాలు చేసే వారు, విగ్రహం దెబ్బతిన్నప్పుడు స్పందించకపోవడం దురదృష్టకరం అని విమర్శించారు. ఇకపై ఇలాంటి సమస్యలు వస్తే ప్రజలు మౌనం వహించరని, అవసరమైతే మరింత బలమైన ఉద్యమాలకు సిద్ధమని హెచ్చరించారు. ఈ మరమ్మత్తుల పనులు ఒక్కరి కృషి వల్ల కాకుండా ప్రజాసంఘాల నాయకులు, ఏపీ ఎంఆర్పీఎస్ నాయకులు మరియు బియస్పాపీ సామాజిక కార్యకర్తల సమిష్టి పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. ప్రజల ఐక్యత, సంఘాల కృషి మరియు అధికారుల సమయోచిత స్పందన కలిసి వచ్చినప్పుడు మాత్రమే ఇలాంటి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. అంబేద్కర్ జయంతి నాటికి పనులు పూర్తవుతుండటంతో, ఈసారి ధర్మవరం పట్టణంలో జయంతి వేడుకలను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేశగాళ్ల వెంకటేష్, నిడిగల్లుదను శ్రీనివాసులు, ప్రదీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనో భావాలను గౌరవించిన కలెక్టర్. మున్సిపల్ యంత్రాంగశీ.

- ధన్యవాదాలు తెలిపిన బియస్పాపీ ఇంచార్జి సాకే వినయ్ కుమార్.
- ధర్మవరం అంబేద్కర్ విగ్రహ మరమ్మత్తులు ప్రారంభం.
- స్పందించిన కలెక్టర్, రంగంలోకి మున్సిపల్ యంత్రాంగం.

**ధర్మవరం ఏప్రియల్ 11,సీమ వార్త :**

ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్‌లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ . బి.ర్. అంబేద్కర్ గారి విగ్రహం దెబ్బతిన్న పరిస్థితి కేవలం ఒక సాధారణ సమస్యగా కాకుండా ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా మారింది. దళిత సంఘాలు, ప్రజాసంఘాలు, బియస్పాపి, ఏపీ ఎంఆర్పీఎస్ నాయకులు మరియు సామాజిక కార్యకర్తలు నిరంతరం పోరాటం చేస్తూ, అవసరమైతే ప్రజలే విరాళాలు సేకరించి మరమ్మత్తులు చేపడతామని హెచ్చరించడంతో ఈ అంశం తీవ్రతరమైంది. ప్రజల ఒత్తిడి, సంఘాల ఉద్యమం వల్లనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రజల స్వరాన్ని గౌరవిస్తూ వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ శు క్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ స్వయంగా రంగంలోకి దిగి, ఇంజనీర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో విగ్రహ మరమ్మత్తుల



పనులు వెంటనే ప్రారంభించి వేగంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం బహుజన సమాజ్ పార్టీ ఇన్‌చార్జి సాకే వినయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్నందుకు ఆయనను అభినందించారు. అదే విధంగా పనులను సమర్థవంతంగా ప్రారంభించి అమలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ , ఇంజనీర్ సాయి కృష్ణ మరియు మున్సిపల్ సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అయితే, ఈ పరిణామం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది --- ప్రజలు ప్రశ్నిస్తే, పోరాడితేనే వ్యవస్థ కదులుతుందనే వాస్తవం మరోసారి బయటపడింది. అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ రాజకీయాలు చేసే వారు, విగ్రహం దెబ్బతిన్నప్పుడు స్పందించకపోవడం దురదృష్టకరం అని విమర్శించారు. ఇకపై ఇలాంటి సమస్యలు వస్తే ప్రజలు మౌనం వహించరని, అవసరమైతే మరింత బలమైన ఉద్యమాలకు సిద్ధమని హెచ్చరించారు. ఈ మరమ్మత్తుల పనులు ఒక్కరి కృషి వల్ల కాకుండా ప్రజాసంఘాల నాయకులు, ఏపీ ఎంఆర్పీఎస్ నాయకులు మరియు బియస్పాపీ సామాజిక కార్యకర్తల సమిష్టి పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. ప్రజల ఐక్యత, సంఘాల కృషి మరియు అధికారుల సమయోచిత స్పందన కలిసి వచ్చినప్పుడు మాత్రమే ఇలాంటి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. అంబేద్కర్ జయంతి నాటికి పనులు పూర్తవుతుండటంతో, ఈసారి ధర్మవరం పట్టణంలో జయంతి వేడుకలను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేశగాళ్ల వెంకటేష్, నిడిగల్లుదను శ్రీనివాసులు, ప్రదీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా కావమ్మ మారయ్యల కళ్యాణం........





**నంబులపూలకుంట: ఏప్రిల్ 11 (సీమవార్త):** నంబులపూలకుంట మండల కేంద్రంలోని కొత్త రోడ్డు వద్ద కావమ్మ ఆలయం వద్ద కావమ్మ మారయ్య తిరణాల ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి కావమ్మ మారాయిలకు కళ్యాణం మేళతాళాలతోవేడుకగా ఆలయ కమిటీ నిర్వాహకుడు శ్రీధర్ జరిపించారు. కావమ్మ మారయ్య ల కళ్యాణం చూడటానికి మహిళలు పాల్గొన్నారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా భాజపా ఉపాధ్యక్షులు కసేటీ రామ్మోహన, గ్రామస్తులు తొగట మహేష్, తొగట ఓబయ్య, వీరితోపాటు ఆలయ నిర్వాహకుడి బంధువులు పాల్గొన్నారు. అనంతరం రాత్రి కావమ్మ గ్రామ దేవత ను ట్రాక్టర్ ద్వారా నంబులపూలకుంటలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు

## కొత్త రోడ్డు వద్ద ప్రారంభమైన కావమ్మ మారయాల తిరుణాల ఉత్సవాలు......

**నంబులపూలకుంట: ఏప్రిల్ 11 (సీమవార్త):**

నంబులపులకుంట మండల కేంద్రంలోని కొత్త రోడ్డు వద్ద ప్రతి ఏడాది నిర్వహించే కావమ్మ మారయ్యేలా తిరుణాల ఉత్సవాలను శుక్రవారం రాత్రి ఆలయ నిర్వాహకులు శ్రీధర్ ప్రారంభించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఏఎస్ఐ కిషోర్ రెడ్డి కావమ్మ మారయాలకు పట్టు వస్త్రాలతో పూజా కార్యక్రమాన్ని పోలీస్ స్టేషన్ల నిర్వహించి అనంతరం అమ్మవారికి నూతన దుస్తులను సమర్పించి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. శనివారం సాయంత్రం కావమ్మ మారయలా కల్యాణోత్సవం, రాత్రికి అమ్మవారి విగ్రహం టాక్టర్ ద్వారా



ఊరేగింపు కార్యక్రమం, ఆదివారం రాత్రి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకుడు శ్రీధర్ తెలిపారు. ఈ తిరుణాల ఉత్సవాలకు చుట్టు పరిసరాల గ్రామాల నుంచి ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**టి. సుండుపల్లి, ఏప్రిల్ 11 సీమ వార్త**

మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి 200వ జయంతి వేడుకలను రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు, మండల బీసీ నాయకులు వెళ్లి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 19వ శతాబ్దపు



మహారాష్ట్రకు చెందిన గొప్ప సంఘసంస్కర్త, విద్యావేత్త అయిన జ్యోతిరావు పూలే కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడని చెప్పారు. మహిళా విద్యాభివృద్ధి, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. సత్యశోధక్ సమాజ్ స్థాపన ద్వారా సమాజంలో మార్పులు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. సామాజిక సంస్కరణలకు గుర్తింపుగా 1988లో ఆయనకు "మహాత్మ" అనే బిరుదు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి ఎస్సై హుస్సేన్, బీసీ సంఘ నాయకులు, ఎస్సీ-ఎస్టీ సంఘ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర ఏప్రిల్ 11 సీమ వార్త**

అనంతపురం జడ్పీ కార్యాలయంలో శనివారం మహాత్మా జ్యోతి బా పూలే జయంతి కార్యక్రమం లో పాల్గొన్న మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు అనంతపురం జిల్లా కలెక్టర్ , పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## టిడిపి నుంచి బీజేపీ పార్టీలోకి చేరిన తలపనేని చంద్ర..

- బిజెపి కండువా కప్పి స్వాగతించిన జిల్లా అధ్యక్షుడు జిఎం.శేఖర్ స్వామి

**పుట్టపర్తి ఏప్రిల్11 (సీమవార్త) :-**

పుట్టపర్తి నియోజకవర్గ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ నాయుడు,ఆవుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కప్పలబండ పంచాయతీలోని ప్రశాంతి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తలపునేని చంద్ర బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ స్వామి అతనికి పార్టీ కండువా కప్పి



సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితులై టిడిపి నుంచి బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. తన వంతు కృషిగా గ్రామాల్లో బిజెపి పార్టీని బలోపేతం చేస్తానని చంద్ర తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్ హాకీ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా క్రీడాకారులు ఎంపిక.



ధర్మవరం :ఏప్రియల్ 11, సీమ వార్త :

ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ పట్టణంలో జరుగనున్న జాతీయస్థాయి అస్మిత జూనియర్ బాలికల హాకీ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా ధర్మవరం కు చెందిన ప్రవిత,మధురిమాబాయి, దివ్య,హర్షిత,ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బి.సూర్యప్రకాష్ తెలియజేశారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ బి. సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్ళెం వేణుగోపాల్, హాకీ సత్యసాయి జిల్లా ప్రెసిడెంట్ బీ.వీ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్, అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి ప్రసాద్, ఇర్షాద్, అమునొద్దీన్, కిరణ్, సత్యసాయి జిల్లా హాకీ కోచ్ హస్సేన్ అభినందన శుభాకాంక్షలు తెలియజేసారు.

## సత్యశోధక సమాజ మహనీయుడు జ్యోతిరావు పూలే.

- అంటరానితనం, కుల వివక్షతను రూపుమాపేందుకు కృషిచేసిన మహానీయుడు.
- బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పులే జయంతి వేడుకలు.
- సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సుద్దాల ఆంజనేయులు.

ధర్మవరం ఏప్రియల్ 11,సీమ వార్త :



ధర్మవరం పట్టణంలోని కాలేజి సర్కిల్లో ఉన్న జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలను బిసి సంక్షేమ సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుద్దాల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం కుల వ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసిన పోరాటం చారిత్రాత్మకమని, విద్య అందరికీ అందుబాటులో ఉండాలని బాలికల విద్య కోసం ఆయన కృషి అపారం అని గుర్తు చేశారు. అందుకే జ్యోతిరావు పూలే వంటి మహనీయులు కోట్లాది ప్రజలకు స్ఫూర్తి అని, అందుకే నేటి సమాజానికి వారి యొక్క జీవితం స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు సుద్దాల ఆంజనేయులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పలు కాలనీలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన ఇన్చార్జ్ డిఎస్పి నర్సింగప్ప.

ధర్మవరం ఏప్రియల్ 11,సీమ వార్త ;



ధర్మవరం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీలలో ఇంచార్జ్ డిఎస్పి నర్సింగప్ప ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప తోపాటు సిబ్బంది కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ డిఎస్పి నర్సింగప్ప మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణలో భాగంగా ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాలనీలలో అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. డిఎస్పి మాట్లాడుతూ, మారణ ఆయుధాలు, గంజాయి వాటికి దూరంగా ఉండాలని, రాష్ట్రాల నుంచి దొంగతనాలు, హత్యలు చేసి ఈ కాలనీలలో నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈ కాలనీలకు ఇలాంటి వారి వల్ల చెడ్డపేరు వస్తుందని, ఇప్పటికైనా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మహిళలకు పురుషులకు అర్థగంట పాటు చట్టము దాని ఉపయోగాలు గూర్చి వివరించారు. ఎటువంటి ఆధారాలు లేని 25 ద్విచక్ర వాహనాలను వారు స్వాధీన పరుచుకున్నారు. సరైన పత్రాలు చూపించి ద్విచక్ర వాహనాలను తీసుకొని పోవాలని తెలిపారు. గొడవలు మీ జీవితాన్ని నాశనం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్, టూ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



**యాడికి, ఏప్రిల్ (11 సీమ వార్త..:** యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధా శ్రమంలో శనివారం అన్నదానం చేసినట్లు ఆశ్రమ ఫౌండర్ పరిమి కృష్ణవేణి విక్రమ్ తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందికుంట రామకృష్ణ భార్య కందికుంట శాంత కుమారి మూడవ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స కేంద్రం... సీజ్

అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సునీల్ కుమార్

ఓబుళదేవరచెరువు (ఏప్రిల్12)సీమవార్త:



మండల కేంద్రంలోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలను శ్రీ సత్యసాయి జిల్లా అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సునీల్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.జిల్లా వైద్యులు ప్రథమ చికిత్రా కేంద్రాల తనిఖీ విషయాన్ని ముందస్తుగా తెలుసుకున్న పలువురు ఆర్.ఎం.పి వైద్యులు ప్రథమ చికిత్స కేంద్రాల నుంచి ఉడాయించారు. జిల్లా వైద్య అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సునీల్ కుమార్ స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండలంలోని గాజుకుంటపల్లి కి చెందిన అంజనమ్మ స్థానిక ఆర్ఎంపి వైద్యుల వద్ద ఓసూది మందు వేయించుకున్నారు. సూది మందు వికటించిన విషయాన్ని బాధిత బంధువులు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు ఫిర్యాదు చేశారన్నారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకిస్మికంగా తనిఖీ చేశామన్నారు.ప్రథమ చికిత్స కేంద్రాల్లో తాము గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ లకు నివేదికను అందజేస్తామన్నారు. ప్రథమ చికిత్స కేంద్రాల్లోని వైద్యులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని అడిషనల్ డిఎంహెచ్ఓ సూచించారు.ఇది ఇలా ఉండగా... మండల వ్యాప్తంగా నడుపుతున్న ప్రధాన చికిత్స కేంద్రాలు ఇష్టానుసారంగా ఆర్ఎంపీలు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏకంగా కొన్ని మెడికల్ స్టోర్లలోనే సూది మందులు వేసి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది.అధికారులు కూడా తనిఖీలకు వచ్చినప్పుడు తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు. సంబంధి అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న తీరుపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంత ఉంది.ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీల్లో స్థానిక ప్రభుత్వ వైద్యులు భాను ప్రకాష్,కమల్ రోహిత్ ,రెవెన్యూ ,పోలీస్ శాఖ సిబ్బంది భరత్ కుమార్ రెడ్డి,రమేష్ నాయక్,కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు.

- పూలే విగ్రహాన్ని ప్రధాన కూడలికి తరలించాలి.
- బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి సాకే వినయ్ కుమార్ డిమాండ్.

ధర్మవరం ఏప్రియల్ 11,సీమ వార్త :



ధర్మవరం పట్టణంలోని కాలేజ్ సర్కిల్లో జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మహనీయుల ఆశయాలు స్ఫూర్తిదాయకం: ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కులవ్యవస్థ నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పూలే చేసిన పోరాటం చరిత్రాత్మకమని కొనియాడారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా బాలికల విద్య కోసం ఆయన చేసిన కృషి అపారమని గుర్తు చేశారు. అలాగే సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన స్థలం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలని అధికారులుకు సూచనలు చేసిన బీఎస్పీ ధర్మవరం ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, "పట్టణంలోని ఇతర మహనీయుల విగ్రహాలను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేస్తూ, జ్యోతిరావు పూలే విగ్రహాన్ని మాత్రం ప్రజలకు కనిపించని ప్రదేశంలో మారుమూల స్థలం లో ఉంచడం అన్యాయం అని, ఇది మహనీయుడి పట్ల అవమానం" అని అన్నారు."రాజకీయ నాయకులు వచ్చి పూలమాలలు వేసి వెళ్లడం మాత్రమే చేస్తూ, విగ్రహం పరిస్థితి గురించి పట్టించుకోకపోవడం దుర్మార్గం. నిజమైన గౌరవం అంటే విగ్రహాన్ని ప్రజల మధ్యలో, మెయిన్ సెంటర్లో ఏర్పాటు చేయడం" అని తీవ్రంగా విమర్శించారు.ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుడు కేసగాళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, "జ్యోతిరావు పూలే వంటి మహనీయుడు కోట్లాది ప్రజలకు స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని పక్కకు నెట్టివేసి కనిపించకుండా ఉంచడం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకం. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు ఉద్దేశపూర్వక అవమానం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు."పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చర్యల్లో చూపాలి. విగ్రహాన్ని మెయిన్ సెంటర్కు మార్చి ప్రజలకు అందుబాటులో ఉంచితేనే నిజమైన గౌరవం ఇచ్చినట్టవుతుంది" అని తెలిపారు. విగ్రహాన్ని పునర్నిర్మించి, ధర్మవరం పట్టణంలోని ప్రధాన కేంద్రానికి (మెయిన్ సెంటర్ ) మార్చాలని మున్సిపల్ అధికారులు మరియు సంబంధిత యంత్రాంగాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు రాజు, ఏపీ ఎమ్మార్పీఎస్ కేసుగాల వెంకటేష్, ప్రదీప్, గణేష్, నిడిగల్లు ధను, శ్రీనివాసులు మరియు బియస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగో రోజు కూడా విజయవంతంగా సాగిన ఉచిత కంటి పరీక్ష శిబిరం

- మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషితో 221 మందికి కంటి పరీక్షలు--30 మందికి ఆపరేషన్లకు ఎంపిక

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 11సీమవార్త :--





ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణను ప్రధాన ధ్యేయంగా తీసుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, అమలు చేస్తున్న కార్యక్రమాలు క్రమంగా ఫలితాలను ఇస్తున్నాయని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. మంత్రి గారి ప్రణాళికాబద్ధమైన చర్యల భాగంగా సంస్కృతి సేవా సమితి సహకారంతో, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ (యు.యస్.ఏ) ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ (ఎమ్.ఈ.యస్.యు) ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో కొనసాగుతున్న ఉచిత కంటి పరీక్ష శిబిరం నాలుగో రోజు కూడా ప్రజల నుంచి మంచి స్పందనను అందుకుంది. ఈ సందర్భంగా శిబిరాన్ని పరిశీలించిన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ.. మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆరోగ్య సేవలను ప్రజలకు దగ్గర చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే ఆయన ఆలోచన వల్లే ఈ శిబిరం విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే పరీక్షలు చేయించుకోవడం వల్ల మంచి ఫలితాలు సాధ్యమవుతాయని సూచించారు. నాలుగో రోజు నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 221 మంది రోగులు పాల్గొనగా, అందులో 30 మందిని కంటిశుక్లం శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ ఎంపికైన వారికి ఏప్రిల్ 12 నుండి 16 వరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనంగా వివిధ రకాల దృష్టి లోపాలతో బాధపడుతున్న 25 మందిని మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని బేస్ హాస్పిటల్కు రిఫర్ చేసినట్లు పేర్కొన్నారు.ఈ శిబిరం కొనసాగుతున్న కొద్దీ ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, ముఖ్యంగా వృద్ధులు పెద్ద సంఖ్యలో వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారని హరీష్ బాబు గారు తెలిపారు. ఈనెల 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చేనేత కార్మికుడు పెన్షన్ కోసం ఎదురుచూపులు



యాడికి ఏప్రిల్ (11) సీమ వార్త..

యాడికి మండల కేంద్రంలో ఉన్నటువంటి మామిళ్ళ ఆదెప్ప అను వృద్ధుడు ఇతనికి ముగ్గురు కుమారులు ఏ ఒక్కరూ ఇతని పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం రాయల్ చెరువులో ఉన్నటువంటి లీలావతి వృద్ధాశ్రమంలో జీవనం కొనసాగిస్తున్నాడు ఇతని వయసు 95 సంవత్సరములు ఇతని భార్య సంవత్సరం క్రితం మరణించింది ఇతను భార్యకు పెన్షన్ వస్తుండేది అదే పెన్షన్ ఇతనికి ఇవ్వాలని అతను కోరుకుంటున్నాడు గతంలో ఆదెప్ప మహాత్మా గాంధీ యాడికి వచ్చిన సమయంలో గాంధీ కి ఇతను 50 రూపాయలు చంద ఇచ్చిన వ్యక్తిని అని అన్నాడు

నిస్సహాయ స్థితిలో ఉన్న నాకు ఉన్నత అధికారులు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా తమరిని కోరుకుంటున్నానని ఆదేప్ప వృద్ధుడు తెలియజేయడం జరిగింది